News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :183 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 9, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### కేసీఆర్ నాయకత్వంలో

# మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

- కాంగ్రెస్ నేతలు చేస్తామన్న వరుణయాగాలపై స్పందించిన కేటీఆర్
- దైవకృపకు మానవ ప్రయత్నం కూడా ఉండాలి
- హిల్ట్ పాలసీలో డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు
- మీడియాతో కేటీఆర్ ఇష్టాగోష్టి
- 'కేసీఆర్ చేసినన్ని యాగాలు మరెవరూ చేయలేదు'




హైదరాబాద్

హైదరాబాద్‌లో ఇండస్ట్రియల్ ఏరియాల్లోని భూములను మల్టీ పర్పస్ జోన్లుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీ మీద సెప్టెంబర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. 10 వేల ఎకరాల భూమిని ఎవరికో ధారాధత్తం చేసే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ విధానంపై

వివరాలు 2లో..

### 'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర



- సవాళ్లే అవకాశాలుగా మారుతాయి
- నేర్చుకునే వాడు గెలుస్తాడు
- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రదానం
- స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది



### చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్

- అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు
- అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు ఖరారు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో పేర్లను చేర్చిన కేంద్ర ప్రభుత్వం

### తెలంగాణ ప్రజలకు

# ట్రిపుల్ బొనాంజా

- ప్రభుత్వం నుంచి మూడు శుభవార్తలు
- ఆగస్టు 15న ఒకేసారి మూడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది
- ఈ మేరకు సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు
- ఇప్పటికే ప్రభుత్వం కార్యక్రమాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేసింది
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించనున్నారు




హైదరాబాద్

తెలంగాణలోని ప్రజలకు గుడ్ న్యూస్. రేవంత్ సర్కార్ ఆగస్టు 15న ట్రిపుల్ బొనాంజా అందించనుంది. ఒకేసారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల పంపిణీతో పాటు గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ మూడు కీలక కార్యక్రమాలను ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించనుంది. వీటి వల్ల రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు లబ్ది పొందనున్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం. తెలంగాణలోని రేషన్‌కార్డుదారులందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో

వివరాలు 2లో..

### దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేం లేదు



- నీతులు మాత్రమే చెబుతుంటారు
- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదు
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

### సాగునీటి నిర్వహణ

# డిజిటలైజేషన్

- దిశగా ప్రభుత్వం అడుగులు
- 'స్టేట్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్' ఏర్పాటుకు నిర్ణయం
- వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా
- ఒకే వేదికపైకి ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ
- సాగునీటి పంపిణీ, జలాశయాల నిర్వహణ, వరద నియంత్రణ
- ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షణ



హైదరాబాద్

సాగునీటి రంగాన్ని పూర్తిగా డేటా, సాంకేతిక ఆధారిత వ్యవస్థగా మార్చి జలవనరుల నిర్వహణ మరింత సులభం చేసేందుకు నీటిపారుదలశాఖ సన్నద్ధమవుతోంది. వరదల నుంచి కరవు వరకు చెరువులు మొదలు భారీ ఎత్తిపోతల పథకాల వరకు నీటినిర్వహణలో సమర్థత పెంచేలా డిజిటల్ విధానం రూపొందించనుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డబ్ల్యూ-అమృతం పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రతిపాదనలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సాగునీటి నిర్వహణను పూర్తిగా డిజిటలైజేషన్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..



### సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

- కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ
- ఎల్ఓసీ, ఎల్ఏసీ, అంతర్జాతీయ సరిహద్దులకు 1 కి.మీ. వరకు కొత్త ప్రాజెక్టులకు అనుమతి లేదు
- 50 కి.మీ. పరిధిని సున్నిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం
- 50 కి.మీ.లోపు ప్రాజెక్టులకు హోంశాఖ అనుమతి తప్పనిసరి!

### ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో

# వసూళ్ల దందా!

- ఇదేంటని అడిగితే అడ్మిషన్ కావాలా వద్దా అంటూ ప్రశ్నలు
- ఎన్‌బీఏ పేరుతో రూ.22 వేల వసూలు
- ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల దోపిడీ
- అక్రిడిటేషన్ గుర్తింపు లభిస్తే కొత్త కోర్సులకు నాణ్యమైన ముద్ర పడినట్లే
- ఖర్చులుంటాయిగా అంటూ అధికారుల సమాధానాలు



హైదరాబాద్

ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరుతున్న విద్యార్థుల నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ పేరుతో కొన్ని ప్రైవేటు కాలేజీలు రూ.22 వేలు చొప్పున వసూలు చేస్తున్నాయి. మంచి బ్రాంచిల్లో సీటొచ్చింది కదా! సర్లే ఇచ్చేద్దాం అనుకుని విద్యార్థుల తల్లిదండ్రులు అదనంగా చెల్లిస్తున్నారు. మేడ్చల్‌కు సమీపంలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల రూ.60 లక్షల అదనంగా వసూలు చేసుకుంది. ఈ వసూళ్లపై జేఎన్‌టీయూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు లభిస్తే కొత్త కోర్సులకు నాణ్యమైన ముద్ర పడినట్లే. ఫీజులు పెంచుకునేందుకు కూడా

వివరాలు 2లో..



### మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?

- రాహుల్, రిజిజు మధ్య మాటల యుద్ధం
- మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- డీలిమిటేషన్ ప్రక్రియతో రిజర్వేషన్లను ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్న

# కేసీఆర్ నాయకత్వంలో మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఇండస్ట్రియల్ అసోసియేషనర్లకు లేఖ రాస్తానని తెలిపారు. బీఆర్?ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఈ పాలసీని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ కోసం ఇంకోచోట భూమి ఇస్తున్నప్పుడు ఈ భూమిని ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇవాళ మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ఆయన హిల్ట్ పాలసీ కింద చెల్లింపులు చేసేవారు ఆర్థిక నష్టాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. పారిశ్రామికవేత్తలు భూ మాఫియాతో కుమ్మక్కు కావొద్దని? విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినన్ని యాగాలు మరెవరూ చేయలేదని కేటీఆర్? పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తున్న వరుణ యాగాలు సహా వివిధ అంశాలపై ఆయన స్పందించారు. యాగాలు చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం తన బాధ్యతలను కూడా నిర్వర్తించాలని తెలిపారు. దైవానుగ్రహానికి మానవ ప్రయత్నం తోడైనప్పుడే ఫలితాలు లభిస్తాయని హితవు పలికారు.

**'కాంగ్రెస్‌వి సిగ్గుమాలిన రాజకీయాలు'**



హరీశ్‌రావు దేవాలయానికి వెళ్తే కాంగ్రెస్ నాయకులు చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్? విమర్శించారు. చేతబడి, క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నీచమైన, సిగ్గులేని రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. వ్యవసాయం, రైతుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డికి కనీస అవగాహన గానీ చిత్తశుద్ధి గానీ లేవని ఆక్షేపించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే సీఎం ఆ జిల్లాకే సాగునీరు అందించడంలో విఫలమవుతున్నారని ఆయన? విమర్శించారు.

**కేసీఆర్ నాయకత్వంలో భారీ పోరాటం**

అధికారంలో ఉన్నా లేకపోయినా తాము ఎప్పుడూ రాష్ట్ర శ్రేయస్సునే కోరుకుంటామని కేటీఆర్? చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా వెళ్లేందుకు సిద్ధమన్న ఆయన 24 గంటల విద్యుత్ సరఫరా ఎక్కడ ఉందో కాంగ్రెస్ నాయకులు తనకు చూపించాలని సవాలు విసిరారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తున్నా ఈ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను ఏపీ హరిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తాము బీభత్సమైన పోరాటం చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్థాయిలోనే మరో ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. గోదావరి బోర్డు సమావేశంపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం హైదరాబాద్?లో హైడ్రా పేరుతో పేదల కడుపు కొడుతోందంటూ ఆయన విమర్శించారు.

# ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో వసూళ్ల దందా!

-మొదటిపేజీ తరువాయి

వెసులుబాటు లభిస్తుంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు ఎన్‌బీఏ అధికారులను సంప్రదిస్తున్నారు.

**ఖర్చులుంటాయిగా అంటూ సమాధానాలు**

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పేరుతో వసూళ్లపై కొందరు తల్లిదండ్రులు, కాలేజీ సిబ్బందిని ప్రశ్నించగా నిర్వహణ ఖర్చులుంటాయిగా అంటూ దురుసుగా సమాధానాలిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం జేఎన్?టీయూ అధికారులు ఒక్కో విద్యార్థి నుంచి రూ.5,500లు వసూలు చేసుకోవాలని మౌఖికంగా ఆదేశించారు. కానీ కొన్ని కళాశాలలు రూ.22 వేల వరకూ వసూలు చేస్తున్నాయి. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.నాగయ్యను వివరణ కోరగా వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

**అత్యధికంగా సీబీఐటీకి రూ.1.83 లక్షలు**



రాష్ట్రంలో 33 ఇంజినీరింగ్ కళాశాలల్లో లక్ష రూపాయలకు పైగా, రెండు కళాశాలలకు లక్ష రూపాయలుగా ఫీజును నిర్ణయించారు. ఈ మేరకు మొత్తం 160 ఇంజినీరింగ్? కాలేజీలకు కొత్త ట్యూషన్? ఫీజులను నిర్ధారిస్తూ విద్యాశాఖ ఇటీవల జీవో జారీ చేసింది. ఈ రుసుములు 2025-28 బ్లాక్? పీరియడ్?కు వర్తిస్తాయి. గత బ్లాక్? పీరియడ్?లో ఫీజు లక్ష రూపాయలు దాటిన కళాశాలల సంఖ్య 33 ఉండగా ఈసారీ అంతే ఉండటం విశేషం. ఫీజు లక్ష రూపాయలు ఉన్న కళాశాలల సంఖ్య అప్పట్లో 7 కాగా ఇప్పుడు 2కి తగ్గింది. అత్యధికంగా సీబీఐటీకి ఫీజు రూ.1.83 లక్షలుగా నిర్ణయించారు. తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ 19 కళాశాలలకు ఇప్పటివరకు ఉన్న ట్యూషన్? ఫీజులను తగ్గించడంతో పాటు 70 కళాశాలలకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దానికి ఆమోదం తెలుపుతూ సర్కారు జీవో జారీ చేసింది. కనీస ఫీజు రూ.45 వేలు ఉండగా 21 కళాశాలలకు ఆ రుసుమును ఖరారు చేశారు. తాజాగా నిర్ణయించిన ఫీజులు ప్రస్తుత (2025-26) నుంచే అమల్లోకి వస్తాయి. మూడేళ్ల బ్లాక్? పీరియడ్? అంటే 2025-26,2026-27,2027-28 విద్యా సంవత్సరాల్లో బీటెక్? మొదటి సంవత్సరంలో చేరినవారికి ఈ ఫీజులు వర్తిస్తాయి. ఆ విద్యార్థులు 4 ఏళ్ల పాటు అవే రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. 19 కళాశాలల్లో తగ్గిన ఫీజులు : ఈ ఏడాది 19 కళాశాలలకు ఫీజు తగ్గించారు. అంటే గత విద్యా సంవత్సరం (2024-25) వరకు ఉన్న ఫీజులో టీఏఎఫ్?ఆర్?సీ కోత పెట్టింది. గత ఆగస్టులో ఎప్?సెట్? కౌన్సెలింగ్? సందర్భంగా విద్యార్థుల నుంచి పాత ఫీజులనే వసూలు చేశారు. ప్రభుత్వం కొత్త ఫీజులను నిర్ణయించిన తర్వాత ఒకవేళ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని వెనక్కి చెల్లించాల్సి ఉంటుందని సాంకేతిక విద్యాశాఖ అప్పట్లో పేర్కొంది. ఈసారి 19 కళాశాలల్లో ఫీజు తగ్గడంతో అక్కడ సొంతంగా ఫీజు చెల్లించినవారికి ఆయా కాలేజీలు ఆ వ్యత్యాసం మొత్తాన్ని వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.

# మనస్సు పులకించేలా పాకాల సరస్సుకు కొత్త సొబగులు

# విశేషంగా ఆకట్టుకుంటున్న అభివృద్ధి పనులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చారిత్రక కట్టడాలు, దర్శనీయ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలోని కాకతీయుల పాలనా వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్న పాకాల సరస్సును అటవీ శాఖ అధికారులు మరింత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పర్యాటకులకు ఆహ్లాదకర మైన వినూత్న మధురానుభూతులు కలిగించేలా సరికొత్తగా ముస్తాబు చేస్తున్నారు. ప్రకృతి అందాలతో సహజ సిద్ధంగా ఉన్న పాకాల ఇప్పుడు ఆధునిక హంగులతో కొత్త రూపు సంతరించుకుంటోంది.



**రాత్రి పూట కూడా బస చేసేలా**

పాకాల అభయారణ్యంలోని బయోడైవర్సిటీ పార్కులో చేపట్టిన పలు అభివృద్ధి పనులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ రాత్రిపూట కూడా బస చేసేందుకు వసతులు కల్పించనున్నారు. సరస్సు కట్ట వెంబడి పాకాల ప్రత్యేకతలను తెలిపేలా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి కోసం ఆర్?వో ప్లాంట్‌ను కూడా నెలకొల్పారు.

**చిలుకలగుట్టకు ట్రెక్కింగ్ చేసేలా**

తుంగబంధం సమీపంలోని తూము కింద ఉన్న కేన్ పార్క్ నుంచి గెస్ట్ హౌజ్ వరకు ఒక ట్రెక్కింగ్ మార్గాన్ని ఏర్పాటు చేశారు. సరస్సు మధ్యలో ఉన్న చిలుకలగుట్ట దాకా ట్రెక్కింగ్, సఫారీ సేవలను అందించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. చిలుకమ్మనగర్ మీదుగా 8 కిలోమీటర్ల సఫారీ ప్రయాణం చేసి, ఆ తర్వాత చిలుకలగుట్ట మీదికి చేరుకునేందుకు ట్రెక్కింగ్ చేసేలా ఒక రూట్ మ్యాప్ తయారు చేశారు. చిలుకలగుట్ట మీద నిర్మించిన రెండు అంతస్తుల వాచ్‌టవర్ మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. దీని పైనుంచి సందర్శకులు సరస్సు, సమీపంలోని చెరువులు, కొండల మధ్య పరచుకున్న పచ్చదనం, విదేశీ వలస పక్షులతో పలు వన్యప్రాణులు కనువిందు చేసే అద్భుత దృశ్యాలను వీక్షించవచ్చు.

**అటవీ సంరక్షణపై అవగాహన కోసం**

పాకాల అభయారణ్యం అనేక రకాల వన్యప్రాణులకు, ఔషధ మొక్కలకు నిలయం. పర్యాటకులకు అటవీ రక్షణపై అవగాహన కల్పించేలా పాకాల నుంచి మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ప్రాంతం వరకు అటవీ ప్రాంతంలో సఫారీ పర్యటనలను నిర్వహించేందుకు ప్రతిపాదించారు. సహజంగానే పక్షులు, వన్యప్రాణులను వీక్షించేందుకు వీలుగా రెండు వాచ్‌టవర్‌లను ఏర్పాటు చేశారు. సౌరశక్తితో పనిచేసే మోటార్లను అమర్చి నీటి గుంతల నిర్మాణం చేపట్టి వన్యప్రాణుల దాహం తీర్చేలా చర్యలు చేపట్టారు.

**కట్టపై సైకిల్ సవారీ చేసేలా**

పాకాల అభయారణ్యంలో సఫారీ చేయొచ్చు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.250 ఖర్చవుతుంది. అలాగే ప్రత్యేకంగా సఫారీ వాహనాన్ని రూ.2 వేలకు అద్దెకు తీసుకోవచ్చు. పాత అతిథి గృహం వద్ద రాత్రిపూట బస చేయడానికి ఒక్కొక్కరికి రూ.800 రుసుమును నిర్ణయించారు. గతంలో పర్యాటక శాఖ నిర్వహణలో ఉన్న ఏడు హరిత కాటేజీలను అటవీ శాఖకు బదిలీ చేశారు. ప్రస్తుతం వాటిని ఆధునికరిస్తున్నారు. సందర్శకుల కోసం క్యాంటీన్ సదుపాయాలను కల్పించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. పాకాల కట్ట వెంబడి సందర్శకులు ప్రయాణించేందుకు వీలుగా బ్యాటరీతో నడిచే వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. 'సైకిల్ రైడ్'? ద్వారా గంటకు రూ.20 చొప్పున సైకిళ్లను అద్దెకిస్తున్నారు.

**పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు**

పాకాల కట్ట దిగువన చిల్డ్రన్ పార్కును ఏర్పాటు చేశారు. ఇందులో చిన్నారులు ఆడుకోవడానికి జంపింగ్, ట్రాంఫోలిన్, టైర్‌నెట్, రోప్ టైర్స్ వంటి వివిధ రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచారు. పక్కనే ఉన్న బట్టర్ ఫ్లై గార్డెన్‌లో రంగురంగుల సీతాకోక చిలుకలను చూస్తూ సెల్ఫీలు దిగొచ్చు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు ఫంక్షన్లు, పార్టీలు చేసుకోవడానికి కట్ట దిగువన గణపతిదేవ వన మండపం నిర్మించారు. ఇక్కడ ప్రత్యేకంగా ఫోటో షూట్ కూడా అందుబాటులో ఉంది.

## తెలంగాణ ప్రజలకు ట్రిపుల్ బొనాంజా

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించనుడండగా.. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పంపిణీ చేయనున్నారు. ఈ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు లబ్ధిదారుల అడ్రస్, పేర్లు ఉంటాయి. ఇక సీఎం రేవంత్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుల వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. ఇక కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక కొత్త పింఛన్లను ఇప్పటివరకు మంజూరు చేయలేదు. అయితే ఆగస్టు 15వ తేదీ నుంచి అర్హులైనవారికి కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. ఇప్పటికే అర్హులైనవారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వారిలో అర్హులను గుర్తించి లబ్ధిదారుల జాబితాలో చేర్చింది. పింఛన్ సొమ్మును నేరుగా లబ్ధిదారుడి బ్యాంక్ ఖాతాలో వేయనున్నారు. గతంలో పోస్టాఫీస్ ద్వారా అందించేవారు. అయితే ఇప్పుడు నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేయనున్నారు.

**కొత్త పింఛన్ల పంపిణీ**

దాదాపు 2.50 లక్షల మందికి ఆగస్టు 15న పింఛన్లను పంపిణీ చేయనున్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులు చేనేత, గీత కార్మికులు ఇందులో ఉన్నారు. ఇక ఇదే రోజు గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమల్లోకి తీసుకురానున్నారు. ఆన్ లైన్ ఫుడ్, క్యాబ్, గ్రోసరీ డెలివరీ కార్మికులకు అండగా ఈ చట్టం తీసుకోస్తున్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు అమలు చేయనున్నారు. వారికి వేతన కొత, అన్యాయ అంక్షల నుంచి రక్షణ కల్పించనున్నారు. ఈ మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నారు.

## సాగునీటి నిర్వహణ డిజిటలైజేషన్

-మొదటిపేజీ తరువాయి

సిద్ధమవుతోంది. కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో "డబ్ల్యూ-అమృతం" పథకంపై రాష్ట్ర నీటిపారుదలశాఖ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. డిజిటల్ విధానం ద్వారా వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా వేయడం మొదలు ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ వంటివి ఒకే వేదికపైకి తీసుకురానున్నారు. కేవలం నీటి వివరాల సేకరణకే పరిమితం కాకుండా, ఆ సమాచారం ఆధారంగా సాగునీటి పంపిణీ, జలాశయాల నిర్వహణ, వరద నియంత్రణ, కరువు నిర్వహణలో శాస్త్రీయ నిర్ణయాలు తీసుకునే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2021 నుంచి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.35 కోట్లతో అభివృద్ధి చేసిన ఇరిగేషన్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్, గోదావరి బేసిన్ డిజిటల్ ట్విన్ సిస్టమ్‌ను ఇందులో ఉపయోగించనున్నారు. వీటన్నింటినీ సమన్వయం చేస్తూ 'స్టేట్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ఎన్‌డబ్ల్యూఐసీ ద్వారా రియల్ టైమ్ డేటా**

తక్కువ సమయంలో వచ్చే వరదలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసే 'ఎర్లీ వార్నింగ్' సిస్టమ్‌ను డబ్ల్యూ-అమృతం పథకం కింద మరింత బలోపేతం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,077 ఆటోమేటిక్ రెయిన్ గేజ్ స్టేషన్ల సమాచారాన్ని ఇరిగేషన్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్‌తో అనుసంధానిస్తారు. నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ద్వారా రియల్ టైమ్ డేటా అందుబాటులోకి రానుంది. డ్యామ్ సేఫ్టీ చట్టానికి అనుగుణంగా ప్రాజెక్టులకు ప్రత్యేక వరద హెచ్చరిక ప్రోటోకాల్స్ రూపొందిస్తారు. లైడార్ సర్వేలు చేసి, హై రెజల్యూషన్ డిజిటల్ ఎలివేషన్ మోడల్స్, వరద ముంపు మ్యాపింగ్, ఫ్లడ్ ప్లెయిన్ జోనింగ్ వంటి ఆధునిక వ్యవస్థలను కూడా అభివృద్ధి చేయనున్నారు.

**సర్వే ద్వారా కెపాసిటీ కర్వ్‌లను సిద్ధం**

రాష్ట్రంలో కోటి 25 లక్షల ఎకరాల సాగుభూమిలో దాదాపు 75 లక్షల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉంది. భారీ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు గోదావరి బేసిన్‌లో విజయవంతమైన డిజిటల్ ట్విన్ టెక్నాలజీని, కృష్ణా బేసిన్‌తో విస్తరించాలన్నది ప్రభుత్వ ప్రతిపాదన. రాష్ట్రంలోని 44 వేల చిన్ననీటి వనరులు, చెరువుల నిర్వహణను కూడా డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్నారు. మరోవైపు ప్రధాన జలాశయాల్లో పూడిక కారణంగా కోల్పోయిన నిల్వ సామర్థ్యాన్ని గుర్తించేందుకు బాథిమెట్రిక్ సర్వే ద్వారా కెపాసిటీ కర్వ్‌లను సిద్ధం చేస్తారు. కాల్వల ద్వారా సాగునీటి పంపిణీని ఆధునిక సాంకేతికతతో నిర్వహించేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నారు.

**ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షణ**

కాల్వల వద్ద వాటర్ లెవల్ సెన్సార్లు, ఫ్లో మీటర్లు, గేట్ పొజిషన్ సెన్సార్లు, సోలార్ ఆధారిత స్మార్ట్ మానిటరింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి నీటి విడుదల, ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తారు. ఉపగ్రహాల సాయంతో ఆయకట్టు పంటల స్థితిని విశ్లేషిస్తూ ఇంజినీర్లకు ఎప్పటికప్పుడు నిర్వహణ సూచనలు అందిస్తారు. వరదలే కాదు కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూడా డబ్ల్యూ-అమృతం ప్రాజెక్టులో ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో వాతావరణ మార్పులను అంచనా వేసి కరవు సంవత్సరాల్లో నీటి కేటాయింపులు, జలాశయాల నిర్వహణకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయనున్నారు.

## నేడు నర్సంపేటకు కేసీఆర్

పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని నిర్ణయం

రేపు వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్న కేసీఆర్

పెద్ది సుదర్శన్ కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థికసాయం చేయాలని నిర్ణయం

ఎల్లకాలం పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్న కేసీఆర్



మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ మేరకు పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించారు. సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు, మొత్తంగా రూ.2.25 కోట్లు ఇవ్వాలని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, కుటుంబ సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని కేసీఆర్ భరోసానిచ్చారు.

**గత నెల 31న పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి**

గత నెల 26న ఉదయం హనుమకొండలో పెద్ది సుదర్శన్?రెడ్డికి ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు శ్రమించి తొమ్మిదిసార్లు సీపీఆర్ చేశాక కొంత ఫలితం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5 రోజులు మృత్యువుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి గత నెల 31న కన్నుమూశారు.

**అంచెలంచెలుగా ఎదిగిన సుదర్శన్ రెడ్డి**

1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లిలో రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2014లో నర్సంపేట నుంచి బీఆర్?ఎస్? తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని ప్రతిజ్ఞ చేసి, రాష్ట్రం సిద్ధించిన తరువాతే 2017లో లక్ష్మీ ప్రసన్న(స్వప్న)ను వివాహమాడారు. 2016లో తెలంగాణ సివిల్ సప్లయ్స్? కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2018లో నర్సంపేట నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూశారు.

## పారిశుద్ధ్యం పనులు మరచిన- పంచాయతీ సిబ్బంది

- తన సొంత ఖర్చులతో పారిశుద్ధ పనులు చేయించుకుంటున్న గ్రామస్తులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో పాశుద్యం పనులు పక్కదారి పట్టాయి గ్రామ సభల్లో మరియు పలుమార్లు నేరుగా కలిసి తమ ఇంటి ముందు ఉన్నటువంటి డ్రైనేజ్ వ్యవస్థలో మెరుగుపడుతుందని ఎన్నిసార్లు విన్నవించుకున్న పెడచెవి పెట్టి చూస్తున్న పంచాయతీ పాలకవర్గం అనే గ్రామస్తులు వాపోతున్నారు.
చిన్న మండవ టు పోలంపల్లి వెళ్లే దారిలో పర్చ గాని కృష్ణ ఇంటి వద్ద మురికి నీరు వర్షాకాలం మొదలైన కాలం నుంచి ఉంటున్నాయని, వాటి వల్ల దోమలు మరియు చీడపురుగులు దాన్లోకి చేరి విష జ్వరాలు, మొదలగు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పలుమార్లు వారు గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామసభల్లోన నేరుగాను తెలియపరచగా వారు ఇంతవరకు చర్యలు తీసుకోకుండా ఉండటంపై పంచాయతీ పాలకవర్గంపై విసుకు చెందే ఉన్నారు
తమ సొంత ఖర్చులతోటి వర్షాకాలంలో నిలిచిన నీరు చెరును తలపిస్తున్న విధంగా ఉంది దాన్లో అనేక రకాల ఈగలు దోమలు విషపూరిత జీవులు చేరి ప్రమాదకరంగా ఉన్నాయని దాని చుట్టూ పెరిగిన చెత్త పిచ్చి చెట్లు గడ్డి చెట్లు వంటి నీ జెసిబి సహాయంతో పంచాయతీ పాలకవర్గం చేయవలసిన పనులు కూడా వారే చేయించుకుంటున్నారు.
అసలు జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం వర్షాకాలం వచ్చిన వెంటే గ్రామంలో ఎక్కడ కూడా మురికినీరు నిల్వ ఉండకుండా, చెడు దోమలు పురుగులు ఈగల వంటివి చేరకుండా చెత్త పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నా సరే వాటిని పట్టించుకోకుండా మేమేం చేసిన అడిగే వారు లేరనే ఆలోచనతో చిన్న మండవ గ్రామ పాలకవర్గం వివరిస్తున్న తీరుపై అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

## కొత్త సోమర్‌పేట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు, మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు.



**అదిలాబాద్ జిల్లా ప్రతినిధి సి కె న్యూస్ .........** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం కొత్త సోమర్‌పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులకు ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు, మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు.
గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తొడసం దౌలత్ గారి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం కొత్త సోమర్‌పేట్ గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారిని కలిసి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని వివరించి, అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. వారి విజ్ఞప్తికి వెంటనే స్పందించిన డా. నరేష్ జాదవ్ గారు సంబంధిత అధికారులతో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేయగా, అందులో భాగంగానే ఈ రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది.
ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య వంటి మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.
మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజీద్ ఖాన్ గారు,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ గారు, బోథ్ బ్లాక్ కమిటీ ప్రఫుల్ రెడ్డి గారు,డీసీసీ జనరల్ సెక్రటరీలు మల్యాల కరుణాకర్, అక్తర్ అలీ, శ్రీమతి అనుసయా గారు, ఆదిలాబాద్ జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుపెల్లి శ్రీధర్ గారు,సేవాదళ్ ఆఫ్సార్ ఖాన్ గారు, మాజీ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు అంకత్ రవి గారు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ అప్ప గారు, మాజీ కొలహరి సర్పంచ్ బాలాజీ పటేల్ గారు, వదూర్ ఉప సర్పంచ్ చంద్ర శేఖర్ గారు, ఆడే జైపాల్, శ్రీధర్, కాగ్నే రాంకిషన్ గారు,
మాడవి కేశవ్ సర్పంచ్, పార్చాకి భీమ్ రావు, మాడవి ఆనంద్ రావు, పార్చాకి భీమ్ రావు, పార్చాకి పునాజీ, మాడవి మళకు, పార్చాకి విజయ్, ఉఖ్య సంజీవ్, మాడవి నాగోరావ్, తొడసం గోవింద్ రావు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా శంకర్ ప్రమోషన్





**సి.కే న్యూస్ ఆగస్టు 8 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో సురక్ష కా తిరంగా పోస్టర్ ఆవిష్కరణ చేసిన ధర్మసాగర్ ఎస్సై శంకర్ ,ఎస్సై దిలీప్, ఎస్సై శర్మ
స్థానిక ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా ఉండి ఎస్సైగా ప్రమోషన్ పొందిన శంకర్ కు సన్మాన సభ ఎస్సై దిలీప్ , ఎస్సై శర్మ ఏర్పాటు చేశారు ఈ సన్మాన సభలో ఎస్సై శంకర్ మాట్లాడుతూ నేను 1990లో కానిస్టేబుల్ గా బాధ్యతలు చేపట్టి అంచలంచలుగా కష్టపడి డ్యూటీని కర్తవ్యం గా భావించి హెడ్ కానిస్టేబుల్ గా, ఆపై ఏఎస్ఐ నుండి ఈరోజు నేను ఎస్ఐగా ప్రమోషన్ పొందినాను మీ ముందు మాట్లాడుతున్నందుకు ఎంతో గర్వకారణంగా ఉన్నది నా చిన్ననాటి పదవ తరగతి బ్యాచ్ క్లాస్ మెంట్ కు అందరికీ స్మార్ట్ అండ్ సేఫ్ ఆటో డ్రైవర్ యూనియన్ కాజీపేట ప్రెసిడెంట్ దారా సూరి ఆటో డ్రైవర్లకు నేను ఎక్కడ ఉన్న మీ ఆటో యూనియన్ వాళ్లకి సహాయ సహకారాలు అందిస్తూ ఉంటాను, నామీద అభిమానంతో నన్ను శాలువాలతో సన్మానించి నందులకు మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియపరుస్తూ ఉన్నాను అన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి పెట్టాలి

- ఈ నెల10నుంచిరైతులతో మాటపంటమార్పిడికి బాట
- విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**సూర్యాపేట జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ఎల్ ని ఓ ప్రభావంతో రానున్న కాలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నందున రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. ఎల్ ని ఓ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసేందుకు శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించేందుకు ఈనెల పది నుంచి రైతులతో మాట పంట మార్పిడికి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ప్రతి అధికారి పది మంది రైతులను కలిసి వర్షాభావ పరిస్థితులపై వివరిస్తూ రైతులు వేయాల్సిన పంటలను సూచించనున్నట్లు తెలిపారు. జూన్ జూలై మాసాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షాలు వచ్చాయని రాబోయే రోజుల్లో దీని ప్రభావం మరింతగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రైతులు ప్రాజెక్టులపై ఆధారపడి కొందరు బోరుబావులపై ఆధారపడి మరికొందరు వరి నాట్లు వేశారని తెలిపారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ 3 టీఎంసీలు ఉండాల్సి ఉండగా 130 టీఎంసీలు మాత్రమే ఉందని దీంతో సాగునీటికి సాగర్ నుంచి నీరు వచ్చే అవకాశం లేదన్నారు. అలాగే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో కూడా నీరు తక్కువగా ఉందని మూసి కింద మాత్రం అక్టోబర్ వరకు నీటి లభ్యత జరుగుతుందన్నారు. జిల్లాలో 2లక్షల 35 వేల ఎకరాలు ఇంకా సాగు చేయాల్సి ఉందని ఇప్పుడు వరి వేసిన నీరు లేకుంటే రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. చెరువులు కుంటల్లో కూడా అంతంతమాత్రంగానే నీరు



ఉందని వర్షం నీరే వారికి ఆధారం కాబట్టి రైతులు ఆలోచించి పంట మార్పిడి చేసుకోవాలన్నారు. రైతులు సాగు చేసుకునేందుకు కూరగాయలు కంది మినుములు పెసర బొబ్బర్లు వంటి పంటలు అనుకూలంగా ఉంటాయని రైతులకు కావలసిన రకాల విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ సౌకర్యాన్ని కూడా కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్య చేపడుతామన్నారు. రైతులు ఆలోచించి పంట మార్పిడి చేసుకోవాలని వరి పంట వేసి ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు వరివేసి నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పేదలకు రైతాంగానికి తిండికి లోటు లేకుండా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రైతులు వర్షాభావ పరిస్థితుల దృశ్య ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపాలని అందుకు హార్టికల్చర్ అధికారులు కూడా తగిన సహాయ సహకారాలు అందిస్తారన్నారు.

## ఉపసర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.లక్ష్మీకాంత్ రెడ్డి



- హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఉపసర్పంచుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తా
- జిల్లా ఉపసర్పంచులకు అనుక్షణం అందుబాటులో ఉంటా
- సమష్టి కృషితో సమస్యల పరిష్కారానికి ముందడుగు..
- వికారాబాద్ జిల్లా ఉపసర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పగిడ్యాల లక్ష్మీకాంత్ రెడ్డి

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 08:** వికారాబాద్ జిల్లా ఉపసర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పగిడ్యాల లక్ష్మీకాంత్ రెడ్డి ఎన్నికయ్యారు.
హైదరాబాద్‌లోని కొత్తకోట రాజధాని ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.గోపాల్,వికారాబాద్ జిల్లా ఉపసర్పంచుల సంఘం అధ్యక్షురాలు ఉప్పరి నందిని నరేందర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉపసర్పంచు సంఘం ప్రతినిధులు ఆయనను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, స్థానిక సంస్థల్లో ఉపసర్పంచుల పాత్ర తదితర అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా సంఘం నూతన కార్యవర్గంలో భాగంగా పగిడ్యాల లక్ష్మీకాంత్ రెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వంలో వికారాబాద్ జిల్లాలోని ఉపసర్పంచుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ఉపసర్పంచుల హక్కుల కోసం సమష్టిగా పోరాడాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మీకాంత్ రెడ్డికి పలువురు ఉపసర్పంచులు, సంఘ నాయకులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో జిల్లా ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**జిల్లా ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.....పి.లక్ష్మీకాంత్ రెడ్డి**

తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపసర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు ఎస్.గోపాల్, వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఉప్పరి నందిని నరేందర్,సంఘం నాయకులకు,జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా గ్రామాల ఉపసర్పంచులకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉపసర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారం కోసం సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తానన్నారు. ఉపసర్పంచుల హక్కులు, విధులు, సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాల ఉపసర్పంచులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని,ఉపసర్పంచులందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడతానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## సెలవు రోజుల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలి

- నారాయణఖేడ్ (ఎం ఈ ఓ) నిర్లక్ష్యాన్ని విడనాడాలి -- లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన
- (కె వి పి యస్) జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు



**ఆగస్టు (08) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి** నారాయణఖేడ్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు రోజుల్లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నప్పటికీ, నారాయణఖేడ్ మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ) పట్టించుకోవడం లేదని (కె.వి.పి.ఎస్) సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ఆరోపించారులి
ప్రభుత్వం ప్రకటించిన సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
అదేవిధంగా, విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ) ప్రకారం అర్హులైన పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచిత విద్య కోసం కేటాయించే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా పేద, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు ఈ విద్యా హక్కు అందేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.
ప్రైవేట్ పాఠశాలల్లో సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం, (ఆర్ టి ఇ) నిబంధనలను అమలు చేయకపోవడం వంటి అంశాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
విద్యార్థుల హక్కులను కాపాడుతూ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ విజయ్ కుమార్, సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు



**ఇచ్చోడ సి కె న్యూస్...** ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాల ( బాలికలు)లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఆధ్వర్యంలో విద్యార్థులతో వేషధారణతో. ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వార్డన్ పద్మ, కిషన్ సింగ్, విశ్వనాథ్, బదిరావు, సుజలమని, విమలక్ష్మి, సంధ్య, ఆనందరావు, రమేశ్, ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనారు

# హక్కులు సాధించుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగుదాం - డీసీసీ డా నరేష్ జాదవ్ గారు



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి......** అదిలాబాద్ జిల్లాలో లంబాడి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని,లంబాడీ జేఏసీ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా శాఖ అధ్యక్షులు మరియు డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు పేర్కొన్నారు. ఈరోజు అదిలాబాద్ జిల్లా మావల గ్రామ పంచాయతీ పరిధిలోని , చిలుకూరి లక్ష్మి గార్డెన్ లో లంబాడీ జేఏసీ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా శాఖ సమావేశం లో ఆయన మాట్లాడుతూ లంబాడి గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన చర్చించి ,వాటి పరిష్కారం కోసం దశలవారీగా ప్రయత్నాలు చేయాలని, జిల్లాస్థాయిలో బంజారా సోదరులు వర్గ విభేదాలు లేకుండా ఐక్య కార్యచరణ కోసం సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకొని, ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. జాతి ప్రజలు ఐక్యంగా ఉన్నప్పుడే హక్కులు సాధించుకొని, ప్రగతి వైపు పయనించవచ్చని వారు పేర్కొన్నారు. సంఘాలను బలోపేతం చేసుకుని ముందుకు సాగాలని వారు సూచించారు. తరచుగా సమావేశాలు పెట్టుకుని , సమస్యల పైన చర్చించుకోవాలని వారు సూచించారు .గిరిజన తండాల్లో, సమాజంలో విద్యారంగం ఇంకా ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదని, ఉన్నత విద్యకు బంజారా విద్యార్థులు సులువు అయ్యే విధంగా తన వంతు కృషి చేస్తానని . తండాల్లో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

లంబాడీ సమాజం నిరుద్యోగం, సరైన ఆర్థిక వనరులు లేక ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బంజారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు, రుణాలు మరియు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందజేసి, ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఒక బంజారా జాతికి చెందిన నాయకుడి గా తన వంతు కృషి చేస్తానని

బంజారాల చారిత్రక సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకుంటూనే, రాజ్యాంగం అందించిన హక్కులు, రిజర్వేషన్ల ఫలాలు చివరి వ్యక్తి వరకు అందేలా గిరిజన సంఘాలు, జేఏసీ నాయకులు కలసికట్టుగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు గారు,లంబాడీ జేఏసీ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ వకీల్ సాబ్, ఉపాధ్యక్షులు రాథోడ్ శేష రావు ,నేతవత్ రాందాస్ నాయక్, ఆడే సురేష్, జాదవ్ రామ్ కిషన్ నాయక్, బానోత్ రామారావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జాదవ్ రెడ్డి నాయక్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ భీమ్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ నారాయణ, రాథోడ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# లోతుకుంట లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు.

- పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాములు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న లోతుకుంట గ్రామంలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ సమక్షంలో నిర్వహించినారు అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు తల్లులకు వివరంగా వివరించినారు తల్లిపాల ప్రాముఖ్యత తల్లిపాల వలన పిల్లల ఎదుగుదల ఆరోగ్యం ఏ విధంగా ఉంటుందో అంగన్వాడీ టీచర్ విజయ వివరించినారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా వర్కర్లు సిబ్బంది గ్రామం పెద్దలుపాల్గొన్నారు.

# నూతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు



**అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి....**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం ఇటీవల కేటాయించిన ఒక ఎకరం స్థలాన్ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారులిమాజీ డీసీసీబీ ఛైర్మెన్ ఆడి బోజారెడ్డి కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు, స్థలాన్ని చదును చేసే పనులు, మౌలిక వసతుల కల్పన, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీకి శాశ్వత చిరునామాగా నిలిచే ఈ నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతమివ్వడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉండే కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.

ఆగస్టు నెలలోనే నూతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోకి ప్రవేశించేలా నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు, నిర్మాణ బాధ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సేవాదళ్ అఫ్సర్ ఖాన్లిడీసీసీ జనరల్ సెక్రటరీ లిశివాజీ కాంబ్లే, ఇమ్రాన్ భైగ్ గారు 26వ వార్డ్ అధ్యక్షులు జీషణ్ తదితర ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాప్య వికలాంగుల పింఛన్లకు దరఖాస్తులు ప్రారంభం

సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్



**ఆగస్ట్ 08 (సీ కే న్యూస్) చేగుంట :**తెలంగాణ రాష్ట్రంలో 'చేయూత' పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు ఈ నెల 8 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చేగుంట సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్ తెలిపారు. చేగుంట పట్టణ కేంద్రంలోనీ ఉన్న ఒంటరి మహిళలు, వితంతువులు, గీత, చేనేత కార్మికులు, వికలాంగులు, దయాలసిస్ బాధితులు, థాలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. పట్టణ కేంద్రం లో ఏటా 1.50 లక్షలు, పట్టణాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు అర్హులని, 3 ఎకరాల మెట్ట, 7.5 ఎకరాల మాగాణి లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ం

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వాకిటి.



**సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 8.** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన నిరుపేద బత్తిని అంజమ్మ అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల స్వామి, కొడితల కరుణాకర్, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ దామెర అంజయ్య, రేఖ మచ్చి, వేముల అనిల్, ఎర్ర సాయి, ఆకుల మత్స్యగిరి, జినుకల మల్లేష్, మర్రి ముత్యాలు, మారగొని శ్రీను, మాటూరి సాయి, బత్తిని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వాఎ= మొబైల్స్ ప్రారంభోత్సవం



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల పట్టణంలోని సుంకులమ్మ మెట్టు సమీపంలో నూతనంగా ప్రారంభమైన వాఎ= మొబైల్స్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వా.ఎ.= మొబైల్స్ నిర్వాహకులు మహేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు చైర్పర్సన్ కి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

నాణ్యమైన మొబైల్స్ । బెస్ట్ ధరలు । బెస్ట్ సర్వీస్

ప్రజలకు అందుబాటులోకి వచ్చిన వాఎ= మొబైల్స్ మరింత అభివృద్ధి సాధించాలని, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని చైర్పర్సన్ గారు ఆకాంక్షించారు.

వాఎ= మొబైల్స్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఓపెనింగ్ కార్యక్రమంలో.. పాల్గొన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నీళ్లపై నిరంజన్ రెడ్డి ఆరోపణలు అవాస్తవం: ఎమ్మెల్యే మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**రైతులకు సాగునీరు అందించడం లేదంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. నీటి పారుదల వ్యవస్థపై పూర్తి సమాచారం తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఎంజీకేఎల్ఐ లిఫ్ట్–1, లిఫ్ట్–2 ద్వారా ఆగస్టు 1 నుంచే నీటి ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయని, ఇప్పటివరకు శ్రీశైలం నుంచి 2.7 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని తెలిపారు. లిఫ్ట్–3ను ఆగస్టు 6న ప్రారంభించినట్లు చెప్పారు.

జూన్నలబొగడ రిజర్వాయర్లో ప్రస్తుతం 1.753 టీఎంసీల నీరు ఉండగా, మూడు పంపుల ద్వారా 2,400 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తోందని, 2,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. ఆగస్టు 7న అన్ని కాలువలకు సాగునీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఆగస్టు 8న గుడిపల్లి రిజర్వాయర్ వద్ద గేట్లు ఎత్తి కాలువలకు నీటిని విడుదల చేశామని చెప్పారు.

పంపులు ఎప్పుడు ప్రారంభించాం, ఎంత నీటిని ఎత్తిపోశాం, రిజర్వాయర్లలో ఎంత నిల్వ ఉంది, కాలువలకు ఎప్పుడు నీటిని విడుదల చేశామనే వివరాలను స్పష్టంగా వెల్లడిస్తున్నామని మేఘారెడ్డి అన్నారు. రైతుల ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జాతీయ ప్రాజెక్టుల నుంచి నీటిని వినియోగించుకోవాలంటే అవసరమైన అనుమతులు ఉండాలనే విషయాన్ని గుర్తుంచుకుని రాజకీయ విమర్శలు చేయాలని మేఘారెడ్డి సూచించారు.

# పతనం అంచున దేశ ఆర్థిక వ్యవస్థ.

- రాముడు పేరుతో వంచిస్తున్న మోడీ.
- మాటలకే పరిమితం అవుతున్న రాష్ట్ర సర్కార్ .
- జన చైతన్య యాత్రలో భాగం చింతకాని మండలంలో మూడవరోజు యాత్రకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని. దశాబ్ద కాలంగా మోడీ అనుసరిస్తున్న విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ పతనం అంచుకు చేరిందని సిపిఐ జాతీయ సమితి సభ్యుల భాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక వ్యవస్థ ప్రచారం వెనుక కార్పొరేట్ల ప్రయోజనం దాగుందని ఆయన ఆరోపించారు. సిపిఐ జన చైతన్య యాత్రలో భాగంగా శనివారం చింతకాని మండలంలో పలు గ్రామాల్లో యాత్ర నిర్వహించారు. చిన్న మండవలో ప్రారంభమైన యాత్ర సీతంపేట, నాగులవంచ,పాతర్లపాడు, ప్రొద్దుటూరు, నాగిలిగొండ కోమట్ల గూడెం, నేరేడ, లచ్చగూడెం చింతకాని, అనంతసాగర్, రామకృష్ణాపురం, బస్వాపురం, రాఘవాపురం, కొదుమూరు, వందనం గ్రామాల్లో సాగింది. గ్రామాలలో పాదయాత్రకు ఘనస్వాగతం లభించగా భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో భాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ దేశ ప్రజల కోసం కాకుండా కేవలం అదానీ, అంబానీ లాంటి బిలినియర్లు, కార్పొరేట్ సంస్థల కోసమే పాలన సాగిస్తున్నారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఇది భవిష్యత్తులో అత్యంత ప్రమాదకారిగా మారనుందని హేమంతరావు హెచ్చరించారు. చట్టం మోడీ పాలనలో కార్పొరేట్ల చట్టంగా మారిందని ప్రతి చట్టం రద్దు లేదా అమలు వెనుక కార్పొరేట్ల ప్రయోజనాలు గాగున్నాయని ఆయన తెలిపారు మోడీని సాగనంపకపోతే భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు ప్రజలకు దేశంలో రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులను వివరించి చైతన్య పరిచేందుకు యాత్రలు చేపట్టినట్లు తెలిపారు రాముడు పేరుతో ప్రజలను వంచిస్తున్న మోడీ తనను విమర్శించే వారిని దేశద్రోహులుగా చూపుతున్నారని హేమంతరావు ఆరోపించారు రాష్ట్రంలో కాంగ్రెస్ చేతలకంటే మాటల ప్రభుత్వంగా మారుతుందని అన్నారు. ఇచ్చిన హామీల విషయంలో ఏ మంత్రి మాట్లాడకపోవడం దీనిని రుజువు చేస్తుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రచారాన్ని శిఖరాగ్రానికి తీసుకెళ్లిన ప్రభుత్వం పేదలను కాదని పైరవీకారులు చెప్పిన వారికే మంజూరీ చేస్తుందని రాజకీయ వివక్ష పాటిస్తుందని హేమంతరావు తెలిపారు కేవలం లబ్ధి చేకూర్చిన అంత మాత్రాన ప్రజలు తమకు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు అని పార్టీల్లోని అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటారు అన్నారు చింతకాని మండలంలో పదివేల కుటుంబాలకు పైగా దళిత బందు ను బిఆర్ఎస్ పార్టీ మంజూరి చేస్తే 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 6800 మెజార్టీ వచ్చిందని విషయాన్ని ప్రస్తుతం అధికార పార్టీ గుర్తిస్తే మంచిదని పాలన లోపాలను సరిదిద్దుకొని జవాబు జారీగా ఉండాలని హేమంతరావు సూచించారు. కృతజ్ఞతమరిస్తే తగురీతిలో వ్యవహరించక తప్పదని ఆయన హెచ్చరించారు.

400 హామీలు ఇచ్చి నాలుగు అమలు చేస్తారా–దండి. ఎన్నికల సందర్భంగా 400కు పైగా హామీలు ఇచ్చి కేవలం నాలుగైదు అమలు చేసి చేతులు దులుపుకుంటారా అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. వివిధ గ్రామాల్లో జరిగిన సభలలో సురేష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో ఉచిత బస్సు మినహా ఏ ఒకటి నెరవేర్చలేదన్నారు. రుణమాఫీ అసంపూర్తిగా చేశారని తులం బంగారం, రైతు బీమా పంటల భీమా విద్యార్థినిలకు స్కూటీలు మాట ఎత్తటం లేదు అన్నారు వ్యవసాయ రంగానికి సంబంధించి సానుకూల నిర్ణయాల విషయంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీల విషయంలో సానుకూలంగా స్పందించకపోతే గత ప్రభుత్వాలకు ఇచ్చిన తీర్పునే కాంగ్రెస్ ఎదుర్కోవాల్సి వస్తుందని సురేష్ హెచ్చరించారు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో రాజకీయ వివక్ష విడనాడాలన్నారు. ఈ సభలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు ప్రసంగించగా పలు గ్రామాలలో యాత్రకు సిపిఎం , బిఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. యాత్రలో రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రా బాబు షేక్ జానిమియా ఏపూరి లతాదేవి కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణ కుమార్ , అజ్మీరా రామ్మూర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ మెడికంటి చిన్న వెంకటరెడ్డి ఏపూరి రవీంద్రబాబు సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏనుగు గాంధీ, పావులూరి మల్లికార్జున్, కూచిపూడి రవి, యంగల ఆనందరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు జిల్లా సమితి సభ్యులు కన్నెబోయిన విజయమ్మ రాసాల మోహన్ రావు నారపోగు హేమ సర్పంచులు పర్సా రామచంద్రరావు, ఏపూరి పద్మ, ఆవుల నరసింహారావు, కాంపల్లి కోటమ్మ నాయకులు మార్గం శ్రీను దొబ్బల వెంగళరావు,పదిమల వెంకట నరసయ్య గోగుల ఆది, బోళ్ల భాను హుస్సేన్ పుల్లారావు సింగారపు సత్యనారాయణ తుపాకుల సైదులు, జిల్లా ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ తాటి నిర్మల పగిడిపల్లి ఏసు నానా బాల రామకృష్ణ ఇటికాల రామకృష్ణ మద్దోజు శ్రావణ్ శ్రీనాథ్ రెడ్డి గోపాలరావు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పలారం బండి ఊరేగింపు

- విశ్వశాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పోతురాజుల విన్యాసాలు,కళాకారుల ఆటపాటలు
- డప్పు చప్పులతో,యువత కేరింతలతో మారుమోగిన కొత్తూరు పట్టణం



**షాద్నగర్ నియోజకవర్గం సి.కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 8 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో విశ్వశాంతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మేకల నరసింహ యాదవ్,ఉపాధ్యక్షులు ఎస్.సుధాకర్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోచమ్మ గుడి నుండి మైసమ్మ గుడి వరకు సాగిన ఈ ఊరేగింపు బాణాసంచా,బ్యాండ్ వాయిద్యాలు,డప్పు చప్పుళ్ళు, కళాకారుల నృత్య ప్రదర్శనతో కనువిందు చేసింది.కొత్తూరు పట్టణంలో పలారం బండి ఊరేగింపు నిర్వహించడంతో యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మహిళలు,చిన్నారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యూత్ క్లబ్ సభ్యులు మేకల రవీందర్ యాదవ్,నాగరాజ్ శర్మ,బండి శ్రావణ్ యాదవ్,మేకల రాజు యాదవ్,మేకల గణేష్ యాదవ్,మొర్ర కార్తీక్ రెడ్డి,మాసుల సురేందర్,లక్ష్మారెడ్డి,జండ గూడెం యాదయ్య గౌడ్, ఎంబడి భాస్కర్,మేకల కుమార్ యాదవ్,శేఖర్ యాదవ్,మెకానిక్ గిరి,మాసుల రాజు ముదిరాజ్, ఎరుకలి శ్రవణ్,వెంకటేష్ ముదిరాజ్, వేణు గోపాల్ చారి,నరసింహ గౌడ్,బాలకృష్ణ,గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# రాయి కొట్టడమే మా జీవనాధారం.. దానినీ అడ్డుకుంటే మా బతుకులు ఎలా?

- వడ్డెరల సంప్రదాయ వృత్తికి చట్టబద్ధ అనుమతులు కల్పించాలి
- ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలి: మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల దుర్గా సాయిలు





**కొల్చారం, ఆగస్టు 8 (సి.కె. న్యూస్):** వడ్డెరల సంప్రదాయ వృత్తి అయిన రాళ్లు కొట్టే పనికి ప్రభుత్వం చట్టబద్ధమైన అనుమతులు కల్పించి, తమ జీవనోపాధిని కాపాడాలని మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల దుర్గా సాయిలు కోరారు. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన వడ్డెర ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా దుర్గా సాయిలు మాట్లాడుతూ.. వడ్డెరల జీవనం రాళ్లతో ముడిపడి ఉందన్నారు. తమ తాతలు, తండ్రుల కాలం నుంచి నేటి వరకు రాళ్లు కొట్టి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాళ్లు కొట్టే వృత్తిపై ఆంక్షలు, అడ్డంకులు ఏర్పడటంతో వడ్డెర కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

"మా బతుకు రాయిపైనే ఆధారపడి ఉంది. రాయి కొట్టడమే మా జీవనోపాధి. ఆ వృత్తిని కూడా అడ్డుకుంటే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలి?" అని ఆయన ప్రశ్నించారు. మెదక్ జిల్లాలో అనేక వడ్డెర కుటుంబాలకు కనీసం గుంట భూమి కూడా లేదని, చాలామందికి సొంత ఇళ్లు లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా ప్రతి మండలంలో అటవీశాఖ అధికారులు రాళ్లు కొట్టే తమ సంప్రదాయ వృత్తిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీంతో ఉపాధి కోల్పోయిన అనేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.

అనుమతించదగిన బండలపై రాళ్లు కొట్టుకునే అవకాశం కల్పించాలి

వడ్డెరల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని దుర్గా సాయిలు కోరారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలకు లోబడి, చట్టబద్ధంగా అనుమతించదగిన ప్రాంతాల్లో రాళ్లు కొట్టుకునేందుకు వడ్డెరలకు అనుమతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అటవీశాఖ అధికారుల పర్యవేక్షణలో వడ్డెరలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని కోరారు.

వడ్డెర కుటుంబాలకు భూమి, గృహాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సంప్రదాయ వృత్తిని కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. జీవనాధారమైన రాయి కొట్టే వృత్తిని దూరం చేస్తే వడ్డెర కుటుంబాల జీవనం మరింత దుర్భరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేటు పెట్టుబడిదారులకు మతోన్మాదాలకు వ్యతిరేకంగా.....

- ఆగస్టు 10 జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.....
- మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ....



**మెదక్ జిల్లా కొల్చారం, ఆగస్టు08(సి.కె న్యూస్):** సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆటో ప్రచార యాత్ర సందర్భంగా కూల్చారం మండల కేంద్రం లో మాట్లాడుతూ సిఐటియూ జిల్లా కోశాదీకారి కడారి నర్సమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక చట్టాలని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసింది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దానివల్ల కార్మికులకు పనిగంటలు పెరిగి సంఘం పెట్టుకునే హక్కులు కోల్పోతూ పని భారం పెరుగుతూ వారి హక్కులన్నీ అరించే విధంగా దుర్మార్గంగా ఉన్నటువంటి ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

పెరిగిన ధరలు కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. 2025 విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి. విత్తన చట్టం రద్దు చేయాలి. ఈ చట్టాల వల్ల ప్రజలకు ఉచిత విద్యుత్తు దూరమవుతుందని అన్నారు. ప్రజలకు ఆహార వస్తువులు విపరీతమైన రేట్లు పెరుగుతూ ప్రజలందరికీ అధిక భారం పడుతుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి, రోజువారి వేతనం 600ఇవ్వాలి. కేంద్రంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉన్నప్పుడు వామపక్షాల పోరాట ఫలితంగా"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం"అమలు చేయబడ్డది. పోరాడి సాధించుకున్న వందరోజుల పనిని ఈరోజు కేంద్రంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి దీని స్థానంలో"వికసిత్ భారత్ గ్రామ్, జీ"(వి బి జి,రామ్ జీ) మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10, శాతం నుండి,40 శాతం నిధులను భరించాలని రాష్ట్రాల మీద భారం రుద్దాలని, కేంద్ర ప్రభుత్వం ఇదే అదునుగా భావించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 100 రోజుల పనిని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుంది. ఈ కుట్రలు తిప్పి కొట్టడానికి వ ఈ నెల ఆగస్టు 10, తేదీన సోమవారం రోజున జైల్ భరో కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు హాజరై విజయవంతం చేయాలని మూడు సంఘాల తరపున పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డీ మల్లేశం,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శేఖర్ ,ప్రసాద్ పాల్గొన్నారు.

# సామాన్య రైతు నుండి పిఏసిఎస్ చైర్మన్ వరకు..

- అంబటి ప్రభాకర్ ప్రస్థానం ఎందరికో స్ఫూర్తి







**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 8 :** నాయకత్వం అనేది వారసత్వంగా వచ్చేది కాదు.. అది ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, నిరంతర శ్రమ, అంకితభావం ద్వారా లభించేది అని నిరూపించారు అంబటి ప్రభాకర్ గారు. ఒక సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి, కార్యకర్త స్థాయి నుండి నేడు పిఎసిఎస్ చైర్మన్ స్థానాన్ని అధిరోహించే వరకు ఆయన సాగించిన ప్రయాణం ఎందరికో ఆదర్శం. దశాబ్దాల కష్టం, మొక్కవోని ధైర్యం, నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే గుణమే ఆయనను ఈరోజు ప్రజా హృదయాలలో నిలిపాయి. క్షేత్రస్థాయిలో రైతుల కష్టసుఖాలను కళ్లారా చూస్తూ పెరిగిన ప్రభాకర్ కు వ్యవసాయం అంటే ప్రాణం. 90వ దశకంలో రైతులందరూ సంప్రదాయ పంటల వైపు మొగ్గు చూపితే, ఆయన మాత్రం పాత పద్ధతులకు భిన్నంగా, తన వారసత్వంగా వచ్చిన పొలంలో సరికొత్త వంగడాలను సాగు చేసి ఎంతో మంది స్థానిక రైతులకు దిక్సూచిగా నిలిచారు. కాలక్రమేణా ఆర్థికంగా నిలదొక్కుకుని, పిల్లల ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ అంబటి ప్రభాకర్ గారి మనసంతా సొంత గ్రామం పైనే ఉండేది. చేతిలో ఎలాంటి పదవి లేకపోయినా, ఊరిపై మక్కువతో గ్రామాల్లోని వాడవాడలా ఎన్నో చెట్లను నాటించి తన పర్యావరణ ప్రేమని చాటుకున్నారు. ఒక వ్యక్తి మరణిస్తే.. చివరి వరకు, చితిలో కూడా తోడు వచ్చేది మనం నాటిన చెట్టే అనే అంబటి ప్రభాకర్ గారి మాటలు ఆయన సామాజిక దృక్పథానికి, జీవిత సత్యానికి నిదర్శనం. ఇలాంటి ఎన్నో నిశ్శబ్ద విప్లవాలు, సామాజిక కార్యక్రమాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి.

సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ప్రభాకర్ రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందని ప్రజలే బలంగా ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ ఎస్‌బి పల్లి సర్పంచ్‌గా ఆయన భారీ మద్దతుతో గెలుపొందారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, తనదైన మార్కు పాలనతో, అభివృద్ధి పథకాలతో ఎస్‌బి పల్లిని మండలం, జిల్లాలోనే అగ్రభాగాన నిలబెట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.

**కష్టకాలంలో వెన్నుచూపని ధైర్యం..**

గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ, అంబటి ప్రభాకర్ గారు ఎన్నడూ అధైర్యపడలేదు. అప్పటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి అత్యంత ముఖ్య అనుచరుడిగా, క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీకి సేవలందించారు. అంబటి ప్రభాకర్ పడ్డ దశాబ్దాల కష్టానికి, పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విధేయతకు దక్కిన ఉన్నతమైన గౌరవమే ఈ పిఏసిఎస్ చైర్మన్ పదవి. ఒక సామాన్య కార్యకర్తగా ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు ఒక బాధ్యతాయుతమైన చైర్మన్ స్థానాన్ని అధిరోహించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రజాసేవకుడు, రైతు బిడ్డ అయిన ప్రభాకర్ ను అధిష్టానం ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల గ్రామస్థులు, పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సొంత లాభం చూసుకోకుండా, పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే అంబటి ప్రభాకర్ గారి ప్రత్యేకత. పిఏసిఎస్ చైర్మన్‌గా ఆయన నాయకత్వంలో సొసైటీ మరింత బలోపేతం అవుతుందని, రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, రుణాలు అందుతూ అన్నదాతలకు మరింత మేలు జరుగుతుందని అందరూ ఆశిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.. అంబటి ప్రభాకర్ గారికి అభినందనలు తెలుపుతున్నారు.

# పదవులు నిండుగా.. సేద్యానికి పండుగ



- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నిజమైన.. నికార్సైన నాయకులకే అవకాశం..
- పనిచేసే ప్రతి నాయకుడికి రాజకీయ భవిష్యత్తు
- రైతులకు నూతన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అండగా ఉండాలి

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 8 :** వ్యవసాయ రంగాన్ని మరింత విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం నూతనంగా ఎంపిక చేసిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్ల వ్యవస్థ ద్వారా నియోజకవర్గంలో రైతులకు సేవలు మరింత విస్తృతం కానున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎంపికైన ఆరుగురు చైర్మన్లు, ఆరుగురు వైస్ చైర్మన్లు, 74 మంది డైరెక్టర్లను ఆయన ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు సేవలందించేందుకు సింగిల్ విండో చైర్మన్లను ఎంపిక చేశామని, నిజమైన, నికార్సైన నాయకులకు అవకాశాలు దక్కడం సంతోషకరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి అదనపు వన్నెలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. గతంలో ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రైతుల కోసం పీఏసీఎస్ సొసైటీలు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తద్వారా వ్యవసాయదారుల పేర్లను నమోదు చేసి, రుణాల విషయంలోనూ, సబ్సిడీల విషయంలోనూ వారికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రైతులు వారి అవసరాలకు అనుగుణంగా సబ్సిడీ వస్తువులు, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ పనిముట్లు, సబ్సిడీ ఎరువులు పొందేందుకు ఈ సొసైటీలు అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు.

నియోజకవర్గంలో సొసైటీల పనితీరు బాగుందని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసి రైతులకు సహకారం అందించాలని సూచించారు. కొందుర్గు మండలంలో దామోదర్ రెడ్డి, షాద్‌నగర్, చేగూరు, మేకగూడ సొసైటీలలో సభ్యులు బాగా పనిచేస్తున్నారని ఆయన అభినందించారు. అయితే నందిగామ ఈ విషయంలో కొంతమేర వెనుకబడి ఉందని, దీనిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మిగతా సొసైటీలన్నీ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు.

కొత్తగా ఎన్నికలు నిర్వహించకుండా నామినేషన్ ద్వారా చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లను నియమించి రైతులకు అందుబాటులోకి తీసుకురావడం వ్యవసాయ రంగంలో పెను మార్పులకు కారణమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని సూచించారు. "నాయకులుగా మేము అప్పుడప్పుడు అందుబాటులో ఉంటాం. కానీ సొసైటీ సభ్యులు మాత్రం నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలి. విత్తనాలు నాటే దగ్గర నుంచి పంట చేతికి అందించి, మార్కెట్‌కు తరలించే వరకు రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. పూర్తిస్థాయిలో రైతులకు సహకారం అందించాలి" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ప్రస్తుత వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అన్ని విధాలా సహకారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు కృషి చేయాలని సూచించారు.

అనంతరం నూతనంగా ఎంపికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు అండగా నిలిచి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# అఖండ సప్తాహ భజన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్ ఆగస్టు 8 :** గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ ఆదిశిలా క్షేత్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో నిర్వహిస్తున్న అఖండ జ్యోతి సప్తాహ భజన ఏడు రోజుల కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ, ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు ఎమ్మెల్యేను శాలువా, పూలదండతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్క నాటి, అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అఖండ జ్యోతి సప్తాహ భజన కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ భజన కార్యక్రమం ద్వారా సకాలంలో వర్షాలు కురిసి, అతివృష్టి, అనావృష్టి లేకుండా పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సంపదలు కలగాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ అపారమైన భక్తిశ్రద్ధలతో సప్తాహ భజన కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోరారు.

# అంబటి రామయ్య చిత్రపటానికి ఘన నివాళి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** చింతకాని : నాగులవంచకు చెందిన కాంగ్రెస్ నాయకులు అంబటి రామయ్య దిన, దశ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరై అంబటి రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంబటి రామయ్య తనయులు మధు, వినయ్, సడ్డగుడు గాలి రాజారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జర్నలిస్టు నన్నక అప్పారావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, సుధాకర్, బొర్రా ప్రసాద్, మద్దినేని నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, సామినేని బాబురావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, నెల్లూరి రమేష్, పువ్వాళ్ల రాంబాబు, తోటకూరి నాగేశ్వరరావు (చిన్నా) తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి, మండల నాయకులు తోటకూరి వెంకట నరసయ్య, కందరబోయిన కొండలరావు, రౌతు అప్పారావు, రైల్వే కాలనీ ఉపసర్పంచ్ బండి నరేష్, ఆలస్యం కృష్ణమూర్తి, అంబటి ఖాదర్ బాబు, ఎస్.కె. చిన్నమీరా, అనగాని వీరబాబు పాల్గొని అంబటి రామయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, మండెపూడి మదన్, నల్లమోతు ప్రభాకర్, నెల్లూరి రమేష్ (సెంటర్), ఆళ్ల అచ్చాలు తదితరులు కూడా అంబటి రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పొద్దుటూరు గ్రామంలో దోమలు నివారణ చర్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో రాత్రి ప్రొద్దుటూరు గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు దోమ వలన వర్షాకాలం సీజన్లో వచ్చే మలేరియా టైఫాయిడ్ వంటి విషపూరితమైన జ్వరాలు జబ్బుల బారిన పడకుండా ఉండటం కోసం గ్రామంలో ఉన్న పుర వీధుల్లో గ్రామపంచాయతీ సిబ్బందితో దోమల నివారణ మందును యంత్రము తో ఫ్యాగింగ్ చేపిస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య గారు గ్రామ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## పొద్దుటూరు గ్రామంలో పల్లె ప్రగతి పరిశుభ్రత కార్యక్రమం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో పల్లె ప్రగతి పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గ్రామంలో వర్షాకాలం వర్షాలు ప్రభావంతో గ్రామంలో ఉన్న వీదుల్లో రోడ్డు వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను రోడ్లపై నిలిచిపోయిన నిల్వ ఉన్న మురికి నీటిని గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగిస్తున్న దృశ్యం దీంతో గ్రామంలో ఉన్న వీధులన్నీ పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి దీంతో గ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గారు మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య గ్రామ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారుద

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

- ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ జిల్లా కార్యదర్శి దారెల్లి రమేష్ డిమాండ్



సి కే న్యూస్ చింతకాని : తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవివిపి) పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సింగ్, ఇతర సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి దారెల్లి రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే పేద, సామాన్య ప్రజలకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆరోపించారు. అత్యవసర సమయాల్లో కూడా సరైన వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

జిల్లాలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, మధిర, సత్తుపల్లి తదితర ప్రాంతాల్లోని పీహెచ్‌సీల్లో వైద్యులు నిర్ణీత సమయాల్లో విధులకు హాజరవుతున్నారా అనే విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు ఆసుపత్రుల్లో ఫార్మసీ సేవలు, పారిశుధ్య నిర్వహణపై కూడా అధికారులు దృష్టి సారించాలని రమేష్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ హాజరును పరిశీలించాలని, డ్యూటీ రోస్టర్ ప్రకారం సిబ్బంది విధుల్లో ఉన్నారో లేదో నిర్ధారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ పి డి, అత్యవసర విభాగాలు, వార్డుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు రాత్రి వేళల్లో విధుల్లో ఉండాల్సిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలన్నారు.

రోగులు, వారి బంధువుల నుంచి ఫిర్యాదులను నేరుగా స్వీకరించి విచారణ చేపట్టాలని, విధుల్లో నిర్లక్ష్యం లేదా అనధికార గైర్హాజరు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సిబ్బంది కొరత ఉన్న ఆసుపత్రుల్లో అవసరమైన పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, మధిర, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉన్నారా అనే విషయాన్ని కేవలం రికార్డుల ఆధారంగా కాకుండా, ఆకస్మికంగా ఆసుపత్రులను తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి దారెల్లి రమేష్ అధికారులను డిమాండ్ చేశారు.

# చేయూత పింఛన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్. జిల్లి. సికె. న్యూస్ గత కొంతకాలంగా చేయూత పింఛన్ల మంజూరు కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లాలోని అర్హులందరూ తమ అర్హతకు అనుగుణంగా సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ వార్డు అధికారుల ద్వారా సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తమ దరఖాస్తులను ఎంపీడీవో/మున్సిపాలిటీ కార్యాలయాల్లో సమర్పించాలి. ఫైలేరియా పింఛనుదారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (ఐవీఎూ) కార్యాలయంలో, డయాలసిస్, సికిల్ సెల్, హీమోఫిలియా వ్యాధులతో బాధపడుతున్న వారు రిమ్స్, ఆదిలాబాద్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇప్పటికే దరఖాస్తు చేసి పింఛను మంజూరు పెండింగ్‌లో ఉన్నవారు కూడా తప్పనిసరిగా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

దరఖాస్తుతో పాటు ఫోటోతో కూడిన దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరిగా జతపరచాలని తెలిపారు. వితంతు పింఛనుకు మరణ ధృవీకరణ పత్రం, మరణించిన వారి ఆధార్ కార్డు, ఒంటరి మహిళ పింఛనుకు తహసీల్దార్ ధృవీకరణ పత్రం లేదా విడాకుల పత్రం, ఆధారితుల ఆధార్ కార్డు, దివ్యాంగుల పింఛనుకు ాాూణాూ=జువీ/ఖణ×ణ ధృవీకరణ పత్రం సమర్పించాలని పేర్కొన్నారు.

అవసరమైన పత్రాలు లేకుండా సమర్పించిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా కాంగ్రెస్ సమీక్షలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



సి కే న్యూస్,పాలకుర్తి : జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, రాబోయే రోజుల్లో పార్టీని పటిష్ఠం చేయడంపై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేయాలని ఆమె కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయపర్తిలో ఘనంగా ఝాన్సీ--రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



సి కే న్యూస్,రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ--రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ఝాన్సీ--రాజేందర్ రెడ్డి దంపతుల జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఎన్నో దశాబ్దాలుగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఝాన్సీ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆమె జీవితం నేటి తరానికి ఓ పాఠ్యగ్రంథం వంటిదని అన్నారు. దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు టీఎం కృష్ణమాచార్యులు, ఏఎంసీ డైరెక్టర్ పూల్లూరి దామోదర్ గుప్తా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఐ.రెడ్డి ఎల్లారెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఇల్లందుల భగవాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్ ఖాన్, కాంచనపల్లి వనజారాణి, గట్టికల్ సర్పంచ్ చెవ్వ హేమలత--కాశీనాథం, పెరికేడు సర్పంచ్ తీగల సాయిలు, కొండూరు సర్పంచ్ రాయిని యాకయ్య, ఓరుగంటి వెంకన్న, చిర్ర మల్లయ్య, డీజే శ్రీను, నరసింహుల రామ్మూర్తి, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భజన సప్తహా కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ ఆదిశిలా క్షేత్రము మల్దకల్ లొ వెలిసిన శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి సన్నిధి యందు అఖండ జ్యోతి సప్తహ భజన ఏడు రోజుల కార్యక్రమంను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని భజనను ప్రారంభించినారు ఆలయ చైర్మన్ ప్రహలాధ రావు గారు ఎమ్మెల్యేని శాలువా పూలదండతో సాంప్రదాయబద్దంగా సన్మానించారు అనంతరం ఆలయ ఆవరణలో మొక్కను నాటి, అన్న ప్రసాదాల పంపిణి కార్యక్రమంలొ పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్దకల్ గ్రామంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలొ అఖండ జ్యోతి సప్తహా భజన ఏడు రోజుల భజన కార్యక్రమంను ప్రారంభించుకున్నందుకు చాల ఆనందంగా ఉందని ఈ భజన వలన సకాలంలో వర్షములు వచ్చుటకు, అతివృష్టి, అనావృష్టి జరగకుండా పాడిపంటలు బాగా పండి సస్యశామలముగా ఉండుట కొరకు, ప్రజలందరికి ఆయు ఆరోగ్య సంపదలు కలుగుటకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయనైనది

ఇట్టి కార్యక్రమం నందు అందరు భక్తులు అపార భక్తి శ్రద్దలతో పాల్గొని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు..

ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సాధన దివ్యాంగుల సేవా సంస్థ మానసిక వికలాంగులకు పండ్ల పంపిణీ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 8. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలోని సాధన దివ్యాంగుల సేవా సంస్థ నందు ఇటీవల అకాల మరణం చెందిన పరాంకుశం యశ్వంత్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు పరాంకుశం స్వాతి రఘు నారాయణ దంపతులు దివ్యాంగులకు పండ్ల పంపిణీ చేసినారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామన్నపేట సెకండ్ క్లాస్ కోర్ట్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య మాట్లాడుతూ,ఇలాంటి సేవా కార్యక్రమాన్ని యశ్వంత్ తల్లిదండ్రులు నిర్వహించడం సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో
పరాశీకుశం కౌసల్య కృష్ణస్వామి,పరాశీకుశం షణ్ముఖ స్వామి,
పరాశీకుశం వెంకన్న, టిఎస్ఆర్టీసీ మెకానిక్ బుంగమట్ల కిష్టయ్య మరియు సంస్థ నిర్వాహకులు సురేఖారెడ్డి, మధుసూదన్ రెడ్డి,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామజిక బాధ్యత తో నడుచుకున్న సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల 08.08.2026 గద్వాల పేరు కృష్ణ పిల్లిగుంట్ల లో తాత్కాలిక గుడిసే వేసుకుని నివసిస్తున్నాడు. ఆటోలో తిరుగుతూ పాత చీరలన్నిటిని కలెక్ట్ వాటిని కర్నూల్ పట్టనంలో అమ్ముకుంటూ చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో వాళ్ల నాన్న తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ పాలైనప్పుడు దాదాపు రెండు లక్షల వరకు అప్పుచేసి వాల్ల నాన్నకు ట్రీట్మెంట్ చేయించిన ఆయన చనిపోవడం జరిగింది. తదనంతరం ఈ అబ్బాయికి కూడా ఆటోలో వెళుతున్న క్రమంలో యాక్సిడెంట్ కావడంతో ఆటో పూర్తిగా డామేజి అయి షెడ్డుకు పరిమితము కావడం జరిగింది. ఇతనికి కూడా కాలు విరగడం జరిగింది. తన చిన్న వ్యాపారం కూడా బంద్ కావడంతో ఇంటికి పరిమితం కావడం జరిగింది. ఈ మధ్యకాలంలో ఇతనికి బాబు కూడా పుట్టటం జరిగింది. అబ్బాయి కూడా చిన్న పుట్టినప్పుడే అనారోగ్యంతో పుట్టడం జరిగింది. అతను తిరిగి తన వ్యాపారం ప్రారంభించుకోవడానికి తన ఆటోను రిపేర్ చేసుకోవడానికి సుమారు 30,000/- అవుతుందని దీనికోసమై సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ ను రిక్వెస్ట్ చేయడంతొ అతనికి 30,000 /- రూపాయలు అందజేయడం జరిగింది.

పాల్గొన్న టీమ్ సభ్యులు
వెంకటేష్, సంజీవ్, ఆంజనేయులు, మురళి, నాగరాజు, రాజన్న, బెంజావేను, చారీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## విజయ్.. లెక్క పక్కా!

తమిళనాడులో కొత్తగా ఏర్పడిన టీవీకే సర్కారు ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్, ఓటు బ్యాంకు సెక్టార్‌ను ఆకర్షిస్తూనే.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి విషయంలో జాగ్రత్తపడింది. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత ద్రవిడేతర పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చారిత్రక బడ్జెట్, ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం, న్యాయం - ఈ మూడింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్న తమిళనాడు దీర్ఘకాలిక వ్యూహాన్నే కొనసాగించడం విశేషం. ఇదే తమిళనాడును ఇతర రాష్ట్రాలనుంచి వేరు చేసే ప్రత్యేకతగా నిలుస్తోంది. విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం, పలు సంక్షేమ హామీలతో అధికారంలోకి వచ్చింది. మహిళలను లక్ష్యంగా చేసుకుని ప్రకటించిన రెండు ప్రజాకర్షక పథకాలకు రూ.1,300 కోట్లకు పైగా కేటాయింపులు జరిపారు. ఈ బంగారు సహాయ పథకాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెళ్లి చేసుకునే, ప్రసవించే అర్హులైన మహిళలకు లబ్ధి చేకూర్చనున్నాయి. ఈ రెండు పథకాలకూ లింగ సమానత్వం, ప్రజారోగ్యం కోణంలో విస్తృత ప్రాముఖ్యత ఉంది. ఇవి పరోక్షంగా ఖర్చులను తగ్గించి, పొదుపును పెంచుతాయి. ఉదాహరణకు, నవజాత శిశువుల పథకం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహిస్తుంది, తద్వారా ప్రయివేట్ ఆసుపత్రుల్లో అయ్యే భారీ ఖర్చులను తగ్గిస్తుంది. రాష్ట్రంలో ఇప్పటికే మొత్తం ప్రసవాల్లో దాదాపు 50 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్న నేపథ్యంలో, పటిష్ఠమైన ప్రభుత్వ వైద్య మౌలిక సదుపాయాలు ఉన్న రాష్ట్రానికి ఈ పథకం మరింత అర్థవంతం. డీఎంకే పాలనలో మహిళలు, పిల్లల భద్రతా లోపంపై గగ్గోలు పెట్టిన టీవీకే, అధికారంలోకి వచ్చాక పూర్తి మహిళా ప్రత్యేక చర్యల పోలీసు బలగాన్ని ప్రారంభించింది. ఈ బడ్జెట్‌లో సింగపెన్న్ టాస్క్ ఫోర్స్ కోసం రూ.354 కోట్లు కేటాయించారు. అయితే, గతంలోని ప్రభుత్వాలు కూడా మహిళా కేంద్రిత పోలీసింగ్‌ను ప్రవేశపెట్టడంలో ముందంజలో ఉన్నాయని గుర్తించాలి. అన్ని మహిళా పోలీస్ స్టేషన్లు, పింక్ పెట్రోల్ బృందాల ఏర్పాటు వీటికి నిదర్శనం.

యువత, పిల్లల్లో టీవీకే పార్టీకి భారీ అభిమాన వర్గం ఉంది. అంతేకాదు, ముఖ్యంగా పాఠశాల విద్యపై దృష్టి పెట్టడం తమిళనాడుకు దీర్ఘకాల సంప్రదాయం. దీనికి అనుగుణంగా, ఈ బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.44,527 కోట్ల భారీ కేటాయింపు ప్రకటించారు. ఉచిత ల్యాప్‌టాప్‌లు, విస్తరించిన అల్పాహార పథకం, పాఠశాల మౌలిక సదుపాయాలు, హాస్టళ్ల నవీకరణకు గణనీయమైన పెట్టుబడులతో పాటు, లక్ష మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యంతో 200 సమీకృత హాస్టళ్ల నిర్మాణాన్నీ ప్రకటించారు. 3,734 ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణకు రూ.300 కోట్లు కేటాయించగా, పరిశుభ్రత, భద్రత లక్ష్యంగా 10,000 పాఠశాలల్లో 'సూపర్ క్లీన్, సూపర్ క్యాంపస్' కార్యక్రమాన్ని రూ.139 కోట్లతో ప్రారంభించనున్నారు. మునుపటి ప్రభుత్వం భారీ ప్రచారంతో 'నాన్ ముదల్వన్' నైపుణ్యాభివృద్ధి పథకాన్ని ప్రారంభించగా, టీవీకే ప్రభుత్వం తన సొంత 'వెట్రి స్కిల్ డెవలప్‌మెంట్' పథకాన్ని ప్రకటించింది. ఇది 13 లక్షలమందికి పైగా యువతకు పరిశ్రమ అనుకూల, ఉద్యోగావకాశాలున్న నైపుణ్యాలను అందించనుంది. చదువుకున్న యువతలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు ఈ పథకాలు దోహదపడతాయని భావిస్తున్నారు. అంతేకాకుండా, ఉన్నత విద్యాశాఖకు రూ.8,393 కోట్లు కేటాయించగా, మధురైలో ప్రత్యేక న్యాయ కళాశాలను 2027-28 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనున్నారు. 2036 నాటికి రాష్ట్రాన్ని 1.5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని ఆర్థిక మంత్రి ఎన్ మేరీ విల్సన్ పునరుద్ఘాటించారు.

పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు తమను తాము సాంకేతిక కేంద్రాలుగా ప్రచారం చేసుకుంటూ, పెట్టుబడులను ఆకర్షించడంలో దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, తమిళనాడు తీవ్ర పోటీని ఎదుర్కొంటోంది. ఈ బడ్జెట్‌లో వెనుకబడిన జిల్లాల్లో అత్యాధునిక పారిశ్రామిక మౌలిక సదుపాయాల ఏర్పాటు, తూత్తుకూడి, తిరునల్వేలిలో అంతరిక్ష రంగాన్ని (మునుపటి ప్రభుత్వం ప్రారంభించినది) ప్రోత్సహించడం, రవాణా మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధికి గణనీయమైన కేటాయింపులున్నాయి. తీరప్రాంతాల కోతను ఎదుర్కొనేందుకు, చేపల వేటపై ఆధారపడిన కుటుంబాలకు పరిహారం, పునరావాస

## సంపాదకీయం

చర్యలకు, పళ్లికరణై చిత్తడి నేల పునరుద్ధరణకు రూ.3,000 కోట్లతో ప్రత్యేక వాతావరణ బడ్జెట్‌పైనా దృష్టి ఉంది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత ప్రారంభించిన ఉచిత పాడి ఆవుల పంపిణీ పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు, బలహీన వర్గాల మహిళల కోసం కొత్త మేకల పెంపక కార్యక్రమాన్ని కూడా ప్రకటించారు. గ్రామీణ జీవనోపాధిని పశుసంపద రంగం ద్వారా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఇది రూపొందింది. టెండర్లలో పారదర్శకత, "కట్" వసూళ్లను నిలిపివేయడం వంటి సంస్కరణాత్మక చర్యలను కూడా ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రస్తావించారు. రాజకీయ పోటీ, పరస్పర విమర్శలు, వాగ్బాణాలు పక్కనపెడితే, గత ప్రభుత్వాల మంచి కార్యక్రమాలను టీవీకే కొనసాగిస్తూ, తనదైన వినూత్న ఆలోచనలు, వ్యూహాలతో వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముంది. కొత్తగా ఏర్పడిన రాజకీయ పార్టీగా, కొత్త ముఖాలతో కూడిన బృందంతో టీవీకే, తన తొలి బడ్జెట్‌లోనే వేగంగా రాజకీయ మెళకువలు నేర్చుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. అయితే, రాష్ట్రాన్ని 1.5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న తన ప్రతిష్ఠాత్మక లక్ష్య సాధనలో, పథకాల వాస్తవ అమలు విషయంలో మరింత తీవ్రమైన, విమర్శనాత్మక పరిశీలనకు పార్టీ సిద్ధపడాల్సి ఉంటుంది.

టీవీకే ప్రభుత్వానికి ఇది కేవలం తొలి అడుగు మాత్రమే. నిధుల కేటాయింపు సులభమే అయినా, క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలు చేయడమే అసలైన సవాలు. మహిళా సంక్షేమ పథకాలు, విద్యా కేటాయింపులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కాగితాలపై ఆకర్షణీయంగా కనిపించినా, వాటి ప్రయోజనం లబ్ధిదారులకు చేరినప్పుడే బడ్జెట్ సార్థకత నిరూపితమవుతుంది. ఆర్థిక క్రమశిక్షణను కాపాడుకుంటూనే సంక్షేమ హామీలను నెరవేర్చడం, పెరుగుతున్న రుణభారాన్ని నియంత్రించడం వంటి సవాళ్లు ప్రభుత్వం ముందున్నాయి. వచ్చే ఏడాది బడ్జెట్ నాటికి, ఈ పథకాల ఫలితాలు ఎంత మేరకు ప్రజలకు చేరాయో బేరీజు వేసుకోవడం ద్వారానే, టీవీకే పాలనా సామర్థ్యంపై అసలైన అంచనా వేయగలుగుతాం!

## పనికొచ్చే పలుకు




## నమ్మకమే.. అదృశ్య ఆయుధం!

ఏదైనా సాధించాలనే సంకల్పం ఉన్నప్పుడు, మనపై మనకుండే నమ్మకమే తొలి విజయం. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ చెప్పిన చిన్న మాట. కాని వ్యాఖ్య వెనుక లోతైన అర్థం, ప్రాముఖ్యత అర్థం చేసుకుంటే -పెద్ద మాటే! "నువ్వు సాధించగలవని గట్టిగా నమ్ము.. దాంతో సగం విజయం నీ సొంతమైనట్లే" అని అగ్రరాజ్య 26వ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేర్కొన్నారు. కొన్ని మాటలు చాలా సరళంగా కనిపిస్తాయి, కానీ వాటిలో కొండంత బలముంటుంది. రూజ్‌వెల్ట్ చెప్పిన ఈ మాటలు కేవలం ఒక స్ఫూర్తి వాక్యం మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాన్ని ఖాయం చేసే బలమైన పునాది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులైనా, కొత్త వ్యాపారం ప్రారంభించే ఔత్సాహికులైనా, కెరీర్‌లో కొత్త ఎత్తులకు ఎదగాలనుకునే వారైనా.. ఆత్మవిశ్వాసమే విజయానికి తొలి మెట్టు అని ఈ సందేశం స్పష్టం చేస్తోంది.

బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లు ఎదురైనప్పుడు మనల్ని ముందుకు నడిపించేది ఆత్మవిశ్వాసమే. మనం ఒక పని చేయగలమని బలంగా నమ్మినప్పుడు, సందేహాలు, భయాలు తొలగిపోతాయి. "సగం విజయం సాధించినట్లే" అంటే శ్రమ లేకుండానే విజయం వస్తుందని కాదు. మనసులోని ఆత్మసందేహాన్ని జయించడమే సగం విజయం. ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడు అవకాశాలను పట్టుకోవడం, పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకోవడం, కష్ట సమయాల్లోనూ నిలబడటం సాధ్యమవుతాయి. అయితే, కేవలం నమ్మకం మాత్రమే సరిపోదు. ఆ నమ్మకానికి తగిన కృషి తోడైనప్పుడే పూర్తి విజయం లభిస్తుంది.

తీవ్రమైన పోటీ, అనిశ్చితి నెలకొన్న ఈ కాలంలో చాలామంది ఒత్తిడికి గురవుతుంటారు. విమర్శలు, విఫలమవుతామనే ఆందోళన పురోగతిని అడ్డుకుంటాయి. ఇలాంటి సమయంలో రూజ్‌వెల్ట్ మాటలు దిశానిర్దేశం చేస్తాయి. పరిపూర్ణత కంటే నిరంతర ప్రయత్నమే ముఖ్యమని ఈ సందేశం గుర్తుచేస్తుంది. ప్రతిభ, కష్టపడే తత్వం ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసం లేకపోతే అసలు మొదటి అడుగే పడదు. ప్రపంచంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరూ తమ ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతోనే ప్రారంభించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకునే 5 మార్గాలు. రోజువారీ జీవితంలో ఈ సూత్రాన్ని అమలు చేయడం వల్ల ఆలోచనా విధానంలో సానుకూల మార్పు వస్తుంది.

చిన్న లక్ష్యాలు: సాధ్యమయ్యే చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోవడం. చిన్న విజయాల గుర్తింపు: సాధించిన ప్రతి చిన్న విజయాన్ని గుర్తించి ఆనందించడం. ఓటమి నుంచి పాఠాలు: ఓటమికి భయపడకుండా, లోపాలను సరిదిద్దుకోవడం. సానుకూల వాతావరణం: ప్రోత్సహించే వ్యక్తులతో సమయం గడపడం. నిరంతర పురోగతి: పరిపూర్ణత కోసం కాకుండా నిరంతరం మెరుగవ్వడంపై దృష్టి పెట్టడం.

ఎవరీ థియోడర్ రూజ్‌వెల్ట్?

1901నుంచి 1909 వరకు అమెరికా 26వ అధ్యక్షుడు. అమెరికా చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన నాయకుడిగా నిలిచారు. రష్యా-జపాన్ యుద్ధాన్ని ముగించడంలో కీలక పాత్ర పోషించినందుకు 1906లో నోబెల్ శాంతి బహుమతి సాధించారు. ఆ బహుమతి పొందిన తొలి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్. గొప్ప రచయితగా, చరిత్రకారుడిగా, సైనికుడిగా సేవలు అందించిన రూజ్‌వెల్ట్ 1919లో కన్నుమూశారు.

# పింక్ రథం! క్యాన్సర్‌పై యుద్ధం!!

రాయలసీమ పల్లెల్లో క్యాన్సర్ నిర్ధారణకు 'పింక్ బస్' కొత్త ఆశగా మారింది. స్విమ్స్, టీటీడీ ప్రాణదాన ట్రస్ట్ సహకారంతో ఇప్పటివరకు 770 క్యాంపుల్లో 43 వేల మందికి ఉచిత స్క్రీనింగ్ నిర్వహించారు. అనుమానిత 4,500 మందిని తదుపరి పరీక్షలకు రిఫర్ చేయగా, 500 మందికి పూర్తిస్థాయి చికిత్స అందించారు. బస్సులోని వైద్య సిబ్బంది అంతా మహిళలే కావడం గ్రామీణ మహిళలకు మరింత భరోసానిస్తోంది. అయితే, స్థానిక సమన్వయ లోపం ఈ పథకం పూర్తి సామర్థ్యాన్ని అందుకోకుండా అడ్డుపడుతోంది.




రాయలసీమ జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా పల్లెల్లో ఇప్పుడు 'పింక్ బస్' అనే పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టీటీడీ ప్రాణదాన ట్రస్ట్ సహకారంతో శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్), ఈ ప్రత్యేక వాహనాల ద్వారా ప్రజల ఇంటి గుమ్మం వద్దకే వెళ్లి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తోంది. దేశంలో క్యాన్సర్ ప్రధాన ఆరోగ్య సమస్యగా మారడం, అత్యధిక కేసులు వ్యాధి ముదిరిన దశలోనే బయటపడుతుండటం, స్క్రీనింగ్‌పై సరైన అవగాహన లేకపోవడం, అపోహల కారణంగా ఆసుపత్రులకు వెళ్లేందుకు ప్రజలు వెనుకాడుతుండటం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. దేశవ్యాప్తంగా ఏటా దాదాపు 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నట్టు వైద్య నిపుణుల అంచనా. వీటిలో ముఖ్యంగా మహిళలకు వచ్చే రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, స్త్రీ, పురుషులు ఇద్దరికీ వచ్చే నోటి క్యాన్సర్‌పై పింక్ బస్ ప్రధానంగా దృష్టి సారించింది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి క్యాన్సర్ స్క్రీనింగ్, చికిత్స అందించే వసతులు లేని లోటును పూడ్చేందుకు, దాతల సహకారంతో ఒక్కో బస్సుకు దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో రెండు పింక్ బస్సులను ఏర్పాటు చేశారు. తిరుపతివంటి పెద్ద నగరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలంటే రూ.10 వేల వరకూ ఖర్చవుతుందని, దూరాభారం, ఆర్థిక భారం కారణంగా చాలామంది వెనకంజ వేస్తారని గుర్తించి, వారి ఊళ్లకే వెళ్లి ఉచితంగా ఈ సేవలు అందిస్తున్నారు. క్యాన్సర్ నయం కాని వ్యాధి అనే భ్రమను తొలగించి, ముందుగా గుర్తిస్తే పూర్తిగా చికిత్స చేయవచ్చన్న అవగాహన కల్పించడం, రూ.5-6 లక్షల విలువైన చికిత్సను ఎన్టీఆర్ వైద్య సేవ, టీటీడీ ప్రాణదానం నిధుల ద్వారా పైసా ఖర్చు లేకుండా అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం.

మొదటి దశలో భాగంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పల్లెపల్లెకు తిరుగుతున్న పింక్ బస్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 770 క్యాంపులు నిర్వహించారు. 43 వేలమందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ ఉండొచ్చనే అనుమానంతో 4,500 మందిని మరిన్ని పరీక్షల కోసం స్విమ్స్‌కు రిఫర్ చేయగా, వీరిలో దాదాపు 500 మందికి సంపూర్ణ చికిత్స అందించారు. పింక్ బస్సులో కేవలం క్యాన్సర్ స్క్రీనింగ్ మాత్రమే కాకుండా దంతవైద్యం, నేత్రవైద్యం, ఈఎన్‌టీ, పిల్లల వైద్య సేవలు కూడా అందిస్తూనే.. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 2018లో ప్రారంభమైన ఈ కాన్సెప్ట్, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంజీవని ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతటా విస్తరించే యోచనలో ఉన్నారు. ప్రభుత్వ నిధులతోపాటు, టీటీడీ భక్తుల విరాళాలతో నడిచే ప్రాణదానం నిధులు, ఐవోసీఎల్, రిలయన్స్ వంటి సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా అందించిన అత్యాధునిక పరికరాలను ఈ సేవలకు వినియోగిస్తున్నారు. బస్సులో 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళకూ మామోగ్రఫీ ద్వారా రొమ్ము క్యాన్సర్ పరీక్ష, పాప్ స్మియర్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్ష, అల్ట్రాసౌండ్ స్కాన్, నోటి క్యాన్సర్ గుర్తింపునకు ఓరోస్కోప్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయి. బస్సులో పనిచేసే వైద్యులు, సాంకేతిక నిపుణులు అందరూ మహిళలే కావడం విశేషం. డ్రైవర్, భద్రతా సిబ్బంది వినా మిగతా వారంతా మహిళలే. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఆసుపత్రులకు వెళ్లే అవకాశం తక్కువగా ఉండే వారికి, దంత సమస్యలు, కంటి, చెవి జబ్బులకు కూడా ఇక్కడే పరీక్షలు, చికిత్స అందుతున్నాయి. క్యాంపులకు వచ్చే వారిలో 70 శాతం మంది పెద్దగా చదువుకోని వారేనని, క్యాన్సర్ అనే పదం వినగానే భయపడిపోతారని వైద్యాధికారులు చెబుతున్నారు. అందుకే క్యాంపులను "జనరల్ హెల్త్ క్యాంప్"గా పిలుస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ -ఈ మూడింటిపైనే ప్రధానంగా అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు వాడకం మానేయడం ద్వారా నోటి క్యాన్సర్‌ను, కుటుంబ చరిత్ర ఉన్నవారు ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను నివారించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయస్థాయిలో చూసినా, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ రేటు ఇప్పటికీ చాలా తక్కువగా ఉందని, అవగాహన లేమే ప్రధాన కారణమని పలు అధ్యయనాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల్లో అత్యధికులు స్క్రీనింగ్ కార్యక్రమాల గురించి తెలియకపోవడం వల్లే పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది.

అయితే, పింక్ బస్ పథకం ఆచరణలో మంచి ఫలితాలు ఇస్తున్నా, నిర్వహణలో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగితేనే దీని ప్రయోజనం పూర్తిస్థాయిలో అందుతుందని, కానీ ప్రస్తుతం స్థానిక నేతల సహకారం లభించిన రోజుల్లో మాత్రమే బస్సు గ్రామాలకు వెళ్తుండటం, స్థానిక సమన్వయ లోపంవల్ల ఏర్పాట్లు సక్రమంగా జరగకపోవడం వంటి సమస్యలున్నట్టు నిపుణులు గుర్తించారు. వైద్య, ఆరోగ్య శాఖ, స్విమ్స్ అంకాలజీ విభాగం, దేశంలోనే అతిపెద్ద క్యాన్సర్ ఆసుపత్రి అయిన టాటా ట్రస్ట్ క్యాన్సర్ ఆసుపత్రి -ఈ మూడు సంస్థలూ సమన్వయంతో పనిచేస్తేనే ఈ సేవలు నిజమైన ప్రయోజనం చేకూర్చగలవు. లేకుంటే అవగాహన కల్పించే వేదికగానే మిగిలిపోయే ప్రమాదముంది. దేశవ్యాప్తంగా జాతీయ క్యాన్సర్ గ్రిడ్ 300కు పైగా కేంద్రాలతో ఏర్పాటైనప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ నుంచి చికిత్స వరకూ సమగ్రమైన రిఫరల్ వ్యవస్థ ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఆరోగ్య రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పింక్ బస్ వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యాన్ని తగ్గించే దిశగా ముఖ్యమైన అడుగు అయినప్పటికీ, వీటిని శాశ్వత ప్రాతిపదికన, స్థిరమైన నిధులు, సిబ్బంది, స్థానిక సమన్వయంతో నడిపించినప్పుడే క్యాన్సర్ మరణాల రేటును సమర్థంగా తగ్గించగలమని ఆరోగ్య రంగ నిపుణులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఈ సేవలను విస్తరించాలన్న ప్రభుత్వ లక్ష్యం సాకారమైతే, గ్రామీణ ఆరోగ్య రంగంలో ఇది ఒక మార్గదర్శక నమూనాగా నిలిచే అవకాశం లేకపోలేదు! ▪



ఏకాంతంలో మనసు అల్లుకునే ఆలోచనలే, రేపటి మన నిజస్వరూపానికి బీజాలు. లోలోపల సాకులు అల్లుకునేవాడు, బయటి ప్రపంచానికీ సాకులనే బహుమతిగా ఇస్తాడు - ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఏకాంతపు నిశ్శబ్దంలో నాటిన విత్తనమే, గుంపు మధ్య పంట రూపంలో పండుతుంది. అందుకే, ఒంటరిగా ఉన్నప్పుడు మనసుకు ఏం తినిపిస్తున్నామో గమనించుకోవడం అవసరం - ఎందుకంటే ఆ ఆహారమే, రేపు మన మాటల్లో, చేతల్లో ప్రతిబింబిస్తుంది.

-మహాదేవ

## వింతల్లో వింతలు

## బ్లాక్ విడోస్!



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో సైనికులు మరణిస్తే, వారి జీవిత భాగస్వాములకు ప్రభుత్వం 50 లక్షలనుంచి 80 లక్షల రూబుళ్ల (సుమారు రూ.55 లక్షల నుంచి రూ.90 లక్షలు) పరిహారం అందిస్తుంది. ఈ నియమాన్నే కొందరు మహిళలు దుర్వినియోగం చేస్తున్నారని రష్యా మీడియా వెల్లడించింది. యుద్ధానికి వెళ్లే బలహీన మనస్తత్వం కలిగిన పురుషులను మోసపూరితంగా వివాహం చేసుకుని, వారు మరణించిన వెంటనే పరిహారం సొమ్మును కాజేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు చెందిన మరియా అనే మహిళ, తన తండ్రి యుద్ధంలో మరణించే వరకూ ఆయన సైన్యంలో చేరిన విషయమే తనకు తెలియదని, ఆయన వివాహం చేసుకున్న మహిళ కూడా తనకు తెలియదని సీఎన్ఎన్‌తో పంచుకున్నారు. ఈ ధోరణి ఆన్‌లైన్‌లో బహిరంగంగా చర్చనీయాంశంగా మారగా, దీన్ని ప్రోత్సహించినట్టు వ్యాఖ్యానించిన ఓ రియల్ ఎస్టేట్ ఏజెంట్‌పై చట్టపరమైన చర్యలు కూడా తీసుకున్నారు.

